క్లుప్తంగా

గాయపడ్డ కార్యకర్తను పరామర్శించిన నాయకులు



వెంకట్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఆగయ్య, నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త గుండాడి వెంకట్‌రెడ్డి శుక్రవారం బావిలో బోరు మోటార్ దించుతూ ప్రమాదవశాత్తు తీవ్ర గాయాలకు గురవ్వగా.. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు పరామర్శించారు. సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు గుల్లపల్లి నర్సింహారెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, నర్సింలు, సందీప్, శ్రీనివాస్, అజ్జు, శివరామకృష్ణ, షాదుల్, కళ్యాణ్ తదితరులున్నారు.

డి.శ్రీనివాస్‌కు నివాళి



నివాళి అర్పిస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

వేములవాడ: మాజీ మంత్రి డి.శ్రీనివాస్ ఇటీవల మరణించగా.. పట్టణంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సంఘం అధ్యక్షుడు బింగి శ్రీనివాస్, రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు నామాల పొచ్చేట్టి, నాయకులు చిలుక రమేశ్, కొట్టి దేవయ్య, సోమినేని మహేశ్, ఉప్పుల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్రెడిట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని రాచర్లబొప్పాపూర్ శివారు సర్వాయిపల్లిలో ఏర్పాటు చేసిన బీపీసీఎల్ పెట్రోల్ పంపులో వాహనదారులకు ఉచితంగా ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులను సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఉచితంగా అందజేస్తున్న క్రెడిట్ కార్డులను ఆసక్తి ఉన్నవారు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రెడిట్ కార్డులతో రైతులు డబ్బులు లేకున్నా పెట్రోల్, డీజిల్ పోసుకోవచ్చన్నారు. ఎస్‌బీఐ బ్యాంక్ సిబ్బంది, సీఈవో ననుగుల కిశోర్‌కుమార్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ ఔదార్యం

సిరిసిల్లటౌన్: పట్టణంలోని సుందరయ్యనగర్‌కు చెందిన బీమనాతిని దేవమ్మ ఇటీవల మరణించింది. బాధిత కుటుంబాన్ని కౌన్సిలర్ కల్లూరి రాజు శుక్రవారం పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని వితరణ చేశారు. వార్డు పెద్దలు గడ్డం వెంకటేశ్, మల్లయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం చర్యలు తీసుకోవాలి



ఎంపీడీవో జయశీలకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బోయినపల్లి: వర్షాకాలంలో గ్రామాల్లో అపారిశుధ్యం ప్రబలి వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం ఎంపీడీవో బీమా జయశీలకు వినతి పత్రం సమర్పించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు వేగవంతం చేయకుంటే దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందన్నారు. ఉదారి నర్సింహాచారి, ఎడపల్లి పరశురాం, గంగయ్య, రాజేశం తదితరులున్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



వెంకట్రావుపేటలో టీషర్టులు అందిస్తున్న బాలాజీ

కోనరావుపేట: వెంకట్రావుపేటలో మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. కోనరావుపేట ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పలు గ్రామాల జట్లు పాల్గొంటున్నాయి. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ క్రీడాకారులకు టీషర్టులు అందజేశారు. మాజీ సర్పంచ్ మంతెన సంతోష్, వెంకటేశం పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశువైద్య భవనం

వీర్నపల్లి: మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో 4,734 గేదెలు, 5,816 ఆవులు, 22,996 గొర్రెలు, 10,632 మేకలున్నాయి. వాటికి వైద్య సేవలు అందించడానికి పశువైద్య అధికారి లేక మండలంలో పశువుల కాపరులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పశువులకు వైద్యం అందించేందుకు పశువైద్య భవనాలను నిర్మించినా.. సరైన సౌకర్యాల్లేక మండల పశువుల కాపరులు ఇబ్బందులు పడుతున్నారు. ఏ గ్రామంలో పశువులకు ఎలాంటి వ్యాధి సోకినా మండల కేంద్రంలో ఉన్న పశువైద్యశాలకు రావాల్సిందే. ఇక్కడ మాత్రం ఎలాంటి సౌకర్యాల్లేవు. గతంలో నిర్మించిన ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. నేడో రేపో కూలిపోయే స్థితిలో ఉంది. పైఅధికారులకు ఎన్నిసార్లు చెబుతున్నా.. నూతన భవనం మంజూరు చేయడం లేదనే ఆరోపణలున్నాయి. గర్జనపల్లి గ్రామంలో గిరిజన రైతులకు ఎక్కువగా పశువులుంటాయి. ఇప్పటికి ఇంటి వద్దే పశువులకు నాటు వైద్యం అందిస్తున్నారు. రెండు మండలాల్లో ఒకే డాక్టర్ ఉండడంతో.. ఏ గ్రామానికి వెళ్లిన రైతులు డాక్టర్ కోసం నిరీక్షించాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో నాలుగు గ్రామాలకు ఒక అసిస్టెంట్ డాక్టర్‌ను నియమిస్తే బాగుంటుందని పాడి రైతులు అంటున్నారు.



పశువైద్య భవనం

ప్రతిపాదనలు పంపాం



భారీ వర్షాలకు వీర్నపల్లి పశువైద్యశాల భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉంది. ఈ భవన స్థానంలో నూతన భవనం ఏర్పాటుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. – రేణుక, ఇన్‌చార్జి పశు వైద్యాధికారి, వీర్నపల్లి

'అల్లుకున్న' ప్రమాదం

చిత్ర కథ



గంభీరావుపేట: మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్‌ను ఆనుకొని నమాజ్ చెరువు ఏరియాలో ఓ విద్యుత్ స్తంభం సపోర్ట్‌వైర్‌కు తీగజాతి మొక్క అల్లుకుంది. పైవరకు విద్యుత్ తీగలను ఆనుకొని ఉండగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పాదచారులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా మండలవ్యాప్తంగా తీగలు అల్లుకొని ఉన్న విద్యుత్ స్తంభాలు చాలా ఉన్నాయని పలువురు వాపోతున్నారు. సెస్ సిబ్బంది స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. – గంభీరావుపేట

పేకాటరాయుళ్ల అరెస్టు

ముస్తాబాద్: బందనకల్ శివారులో పేకాడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఏఎస్సై వెంకటరమణ శుక్రవారం తెలిపారు. పక్కా సమాచారంతో పేకాట కేంద్రంపై దాడిచేసి, రూ.5వేల నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

కేజీబీవీ సమస్యలు పరిష్కరించాలి



సమస్యలు తెలుసుకుంటున్న హమీద్

గంభీరావుపేట: గంభీరావుపేట కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ డిమాండ్ చేశారు. శుక్రవారం కేజీబీవీని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలడిగి తెలుసుకున్నారు.

నాంపల్లి ప్రభుత్వ పాఠశాల తనిఖీ



నాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో డీఈవో

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేశ్ శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించి విద్యార్థుల వివరాలడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈవో

సాక్షి స్పందన

కోనరావుపేట: కొలనూర్‌లో శిథిలావస్థకు చేరుకున్న ఉన్నత పాఠశాల భవనాన్ని మండల విద్యాధికారి దూస రఘుపతి శుక్రవారం సందర్శించారు. ఫలితాల్లో మిన్న.. వసతులు సున్నా అనే శీర్షికతో కొలనూర్ ఉన్నత పాఠశాల దుస్థితి గురించి సాక్షిలో జూలై 1న వచ్చిన కథనానికి జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు కోనరావుపేట ఎంఈవో రఘుపతి కొలనూర్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఎంఈవో మాట్లాడుతూ.. పాఠశాలలో శిథిలమైన గదులు వర్షాలకు ఉరుస్తున్నాయని అన్నారు. మూడు గదుల కోసం రూ.20లక్షలతో అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు శ్రీపతి శ్రీనివాస్ ఉన్నారు.



కొలనూర్‌లో పాఠశాల భవనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో రఘుపతి

జులేఖకు ఆర్థిక సాయం



జులేఖకు నగదు అందిస్తున్న లక్ష్మణ్‌రావు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): అనారోగ్యంతో బాధపడుతూ మంచం పట్టిన బీఆర్‌ఎస్ మహిళా గ్రామాధ్యక్షురాలు షేక్ జులేఖకు మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి శుక్రవారం రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఈనెల 4న సాక్షిలో మంచం పట్టిన మహిళ అనే శీర్షికతో వచ్చిన కథనానికి నాయకులు స్పందించారు. రాచర్లబొప్పాపూర్‌లోని డబుల్ బెడ్ రూం కాలనీలో ఉంటున్న ఆమె నివాసానికి వెళ్లి జులేఖ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని సాయం అందజేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్లు కొండ రమేశ్‌గౌడ్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, నాయకులు ఎలగందుల నర్సింలు, ఇల్లెందుల శ్రీనివాస్‌రెడ్డి, ల్యాగల సతీశ్, ముత్యాల చంద్రం పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు సన్మానం



పద్మ దంపతులను సన్మానిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఏకైక ఎంపీటీసీగా ఉండి మండల సభలో పార్టీ పక్షాన తన గొంతు వినిపించిన మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి పద్మ–దేవయ్య దంపతులకు కాంగ్రెస్‌లో తగిన ప్రాధాన్యమివ్వాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్ అన్నారు. ఈనెల 4న పదవీకాలం ముగియడంతో మాజీ ఎంపీటీసీ దంపతులను మండల కేంద్రంలోని ప్రముఖ న్యాయవాది పసుల కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. నాయకులు రాజ్‌కుమార్, బండారి బాల్‌రెడ్డి, బుచ్చాగౌడ్, లింగంగౌడ్, ఏలూరి రాజయ్య, రాంరెడ్డి, లచ్చిరెడ్డి, కార్తీక్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎంపీటీసీ–01 పందిర్ల నాగరాణి–పర్శరాములుగౌడ్‌ను శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా సన్మానించారు. కార్తీక్‌గౌడ్, నాగుల ప్రదీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: బావుసాయిపేట, గోవిందరావుపేట తండా ఎంపీటీసీ షేక్ యాస్మిన్‌పాషాను రెండు గ్రామాల ప్రజలు, నాయకులు సన్మానించారు. డీసీసీ కార్యదర్శి బైరగోని నందూగౌడ్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, బైరగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: వట్టెంల ఎంపీటీసీగా రంగు వెంకటేశ్ పదవీకాలం పూర్తయిన సందర్భంగా గౌడ కులస్తులు సన్మానం చేశారు.

విద్యార్థులను అభినందించిన డీఈవో



ట్రిపుల్ ఐటీ విద్యార్థులను అభినందిస్తున్న రమేశ్‌కుమార్

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జి.వైశాలి, షేక్ మహేజ్ అనే ఇద్దరు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక కాగా.. వారిని శుక్రవారం జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్ అభినందించారు. ప్రతి సంవత్సరం బండలింగంపల్లి నుంచి ట్రిపుల్ ఐటి సీట్లు రావడం గర్వకారణమన్నారు. ఈ విద్యాసంవత్సరంలో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, గౌతమబుద్ధ జాతీయ అవార్డు గ్రహీత, బీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్వాడి గంగరాజు, తిరుపతి, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



కోనరావుపేట: కార్యవర్గ సభ్యులు

కోనరావుపేట: క్లిక్ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా సుంకటి అశోక్ ఎన్నికయ్యారు. నిజామాబాద్ ఎల్లమ్మ ఆలయం వద్ద సమావేశమైన సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తొట్ల వినోద్, ప్రధాన కార్యదర్శిగా మ్యాదరి మోహన్, కోశాధికారిగా పొన్నం రాజు, సభ్యులుగా ఉత్తెం సత్యం, చింతల సదానందం, చిలగాని కిరణ్, బంగారు ప్రసాద్, అజ్మీరా మదన్, ఇస్లావత్ రమేశ్ ఎన్నికయ్యారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మనుమయ సంఘం నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నికైంది. అధ్యక్షుడిగా మిట్టపల్లి రాజు, గౌరవ సలహాదారులుగా జోగయ్యగారి లక్ష్మీనారాయణ, ముత్తయ్యగారి బాలకిష్టయ్య, ఉపాధ్యక్షుడిగా చేపూరి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శిగా మిట్టపల్లి బాలరాజు, కోశాధికారిగా మిట్టపల్లి శ్రీనివాస్‌చారి ఎన్నికయ్యారు.

ముస్తాబాద్: మండల టెంట్‌హౌస్, డీజే సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బద్ద హరీశ్, ఉపాధ్యక్షుడిగా బొమ్మన దేవయ్య, కోశాధికారిగా పార్వతి రాజు ఎన్నికయ్యారు.

పోతుగల్ గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మారేపు రాజానందం, ఉపాధ్యక్షుడిగా మండోజు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా కల్వోజు గంగాధర్, కోశాధికారిగా మెతుకు చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అరెస్టులు అప్రజాస్వామికం



మాట్లాడుతున్న ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్

వేములవాడ: అరెస్టులు అప్రజాస్వామికమని, గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ముందస్తుగా 23 మంది బీజేవైఎం నాయకులను అరెస్ట్ చేయడం సరికాదన్నారు.

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): విద్యారంగ సమస్యలు, నిరుద్యోగులకు మద్దతుగా నిలుస్తున్న వారిని అర్ధరాత్రి ఇళ్ల నుంచి పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ రంజిత్‌కుమార్ ఆరోపించారు. ఎల్లారెడ్డిపేటలో పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున రంజిత్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడి ముందస్తు అరెస్ట్

బోయినపల్లి: బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు టీజీపీఎస్సీ ముట్టడికి వెళ్తారనే అనుమానంతో తనను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారని బీజేవైఎం మండల అధ్యక్షుడు కొనుకటి హరీశ్ పేర్కొన్నారు. వంద రోజుల్లో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. అధికార కాంగ్రెస్ పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ తనను కరీంనగర్‌లో బోయినపల్లి పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

గంభీరావుపేట: నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న ధర్నాల నేపథ్యంలో మండల ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, నిరుద్యోగ అభ్యర్థులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.



పోలీసుల అదుపులో హరీశ్

వీర్నపల్లి: అక్రమ అరెస్టులు సబబు కాదని బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో శుక్రవారం మాట్లాడారు.

సిరిసిల్లటౌన్: నిరుద్యోగులకు న్యాయం చేయాలని, గ్రూప్–2, గ్రూప్–3 పోస్టులను పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. టీజీపీఎస్సీ ముట్టడి చేపడుతున్న విద్యార్థి సంఘాల నేతలను అక్రమంగా అరెస్టులు చేయడాన్ని ఖండిస్తూ సిరిసిల్ల అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి మాట్లాడారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, గ్రూప్స్ విద్యార్థులు విశాల్, దినేశ్, రాంజీ, రాజశేఖర్, రవి, వర్మ, ఆదత్య, అజయ్, రాజు, అభిలాష్, రాజు పాల్గొన్నారు.

సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలి



రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. సహకార సంఘంలో శుక్రవారం ఆరుగురు రైతులకు రూ.27లక్షల రుణాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పెద్దఎత్తున రైతులకు రుణాలను అందిస్తున్నామన్నారు. రైతులు ఆర్థిక స్వావలంబన సాధించాలంటే వ్యవసాయంతోపాటు దాని అనుబంధ రంగాలైన డెయిరీ, గొర్రెలు, పట్టు పురుగులు, కోళ్ల పెంపకం లాంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు వెంకటనర్సింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి కిశోర్‌కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వీర్నపల్లి: గర్జనపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు న్యాత పెద్ద రాములు మరణించగా.. రూ.2,00,000 చెక్కును బీఆర్‌ఎస్ మండల ప్రెసిడెంట్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ కళావతి సురేష్, మాజీ ఎంపీపీ భూల సంతోష్, జెడ్పీ మాజీ కోఆప్షన్ చాంద్ పాషా, మాజీ సర్పంచ్ కరుణారంజిత్, సీతారాంతండా మాజీ సర్పంచ్ రవినాయక్, మాజీ ఉప సర్పంచ్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పల్లెబిడ్డకు డాక్టరేట్



విజయ్‌కుమార్‌ను అభినందిస్తున్న అధ్యాపకులు

వీర్నపల్లి: భావుసింగ్‌తండా గ్రామ పంచాయతీకి చెందిన బట్టు విజయ్‌కుమార్ ప్రతిష్టాత్మక హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో కుతుబ్ షాహీల ఆస్థానంలో తెలుగు కవులు–సాహిత్య సేవ అనే అంశంపై పరిశోధన చేస్తున్నాడు. పీహెచ్‌డీకి సంబంధించిన మౌఖిక పరీక్షను విజయవంతంగా ముగించారు. ఈ సందర్భంగా బట్టు విజయ్‌కుమార్‌కు హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు, పర్యవేక్షకులు ఆచార్య ఎం.గోనానాయక్, పరీక్షకులు ఆచార్య పేట శ్రీనివాసులరెడ్డితోపాటు ఇతర అధ్యాపక బృందం, తోటి పరిశోధకులు అభినందనలు తెలిపారు. విజయ్‌కుమార్ బాల్యం నుంచే సాహిత్యంపై మక్కువ పెంచుకొని శతకాలు, వ్యాసాలు, కథలు, కవితలు రాస్తూ కుటుంబానికి గ్రామానికి ఎంతో గుర్తింపు తీసుకొచ్చాడని తల్లిదండ్రులు బట్టు మంగవ్వ, హరిచంద్‌తోపాటు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

వ్యాన్ బోల్తా



సంకెపల్లిలో బోల్తా పడ్డ వ్యాన్

వేములవాడఅర్బన్: సంకెపల్లి శివారులోని కరీంనగర్–సిరిసిల్ల ప్రధాన రహదారిలో కామారెడ్డి నుంచి వరంగల్‌కు నూనె డబ్బాలతో వెళ్తున్న డీసీఎం వ్యాన్ తెల్లవారుజామున బోల్తా పడింది. డ్రైవర్ నిద్ర మత్తులో సంకెపల్లిలోని రహదారి పక్కన ఉన్న మర్రి చెట్టును ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. డ్రైవర్ క్షేమంగా బయటపడ్డాడు.

రోడ్డుపై కుప్పలు.. ఎన్నాళ్లీ తిప్పలు..

సిరిసిల్లటౌన్: 28వ వార్డులో రోడ్డుపై తవ్వి పడేసిన మట్టి కుప్పలను వారం రోజులుగా తీయడం లేదు. మున్సిపల్ ముందు గల్లీ నుంచి పాత బస్టాండుకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు, పాదచారులు వెళ్తుంటారు. మట్టి కుప్పలను తీయాలని మున్సిపల్ అధికారులకు పలుమార్లు చెప్పినా స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు.



చెక్కులివ్వండి మహాప్రభో..

తంగళ్లపల్లి: మండలంలోని కల్యాణలక్ష్మి లబ్ధిదారుల పరిస్థితి దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదనే చందంగా తయారయ్యింది. గతంలో చెక్కుల పంపిణీకి ఎన్నికల కోడ్ ఆటంకంగా మారింది. కానీ ప్రస్తుతం మండలంలోని 30 గ్రామాలకు 178 కల్యాణలక్ష్మీ చెక్కులు మంజూరై రెవెన్యూ అధికారుల వద్దకు వచ్చినా.. పంపిణీలో మాత్రం జాప్యం చేస్తున్నారు.

సన్మానం



శ్రీధర్‌ను సన్మానిస్తున్న పద్మశాలీ సేవాసంస్థ ప్రతినిధులు

వేములవాడ: లయన్స్ క్లబ్‌లో చైర్మన్‌గా విధులు నిర్వహిస్తూ వేములవాడ ప్రాంతంలో అనేక భక్తి కార్యక్రమాలు నిర్వహించిన రాపెల్లి శ్రీధర్‌కు బెంగళూరుకు చెందిన ఓ సంస్థ గౌరవ డాక్టరేట్‌ను ఇచ్చి సత్కరించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వేములవాడ పద్మశాలీ సేవాసంస్థ ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. సంస్థ అధ్యక్షుడు సిరిపురం రమేశ్, మాజీ అధ్యక్షుడు కొక్కుల రాజు, కోశాధికారి మద్దిరాల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు..

గంభీరావుపేట: లింగన్నపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్తున్న ఉపాధ్యాయులకు శుక్రవారం ఘన సన్మానం చేశారు. మనోహర్, శ్రీనివాస్, శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్, డి.శ్రీనివాస్ ఇటీవల బదిలీపై వెళ్లారు. పాఠశాల ఉపాధ్యాయులు వారిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందించారు.

కోనరావుపేట: సుద్దాల ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉద్యోగులను సన్మానించారు. కన్యకాపరమేశ్వరి, కల్వకుంట్ల జ్యోతి, పీఈటీ గంగుల అనూష బదిలీ కాగా.. శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

వృద్ధాప్య పింఛన్లు పెంచాలి



మాట్లాడుతున్న నారాయణ

సిరిసిల్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్లను రూ.2వేల నుంచి రూ.4వేలకు వెంటనే పెంచాలని వృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్ల నారాయణ కోరారు. శుక్రవారం సిరిసిల్లలోని ఏఐఎఫ్‌టీయూ న్యూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బొల్లబత్తిని ఎల్లయ్య, పోతు రాజనర్సయ్య, గర్దాస్ శ్రీనివాస్, వేముల రాజేశం, దూస రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.